# ఆరంబాక్కంలో రక్తదాన శిబిరం

గుమ్మిడిపూండి, న్యూస్‌లైన్: గుమ్మిడిపూండి యూనియన్ ఆరంబాక్కంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో రక్తదాన శిబిరం నిర్వహించారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని సమాజ సేవా సమితి ఆధ్వర్యంలో శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని సంఘ సేవకుడు రాజేష్ ప్రారంభించారు. సుమారు 120 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షుడు జాన్‌వెస్లీ మాట్లాడారు. మనకు దేశం ఏమి చేసింది అని కాకుండా, మనం ఏమి చేశాం అనే ఆలోచనతో ముందుకు సాగాలని సూచించారు. ప్రమాదాల్లో గాయపడ్డ వారు రక్తం దొరకక ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దృష్ట్యా ప్రతి ఏడాదీ గాంధీ జయంతి రోజున రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చెన్నై జీహెచ్ సిబ్బంది, సమితి సభ్యులు కుమార్, మురుగన్, ఫ్రాన్సిస్ పాల్గొన్నారు.



**రక్తదానం చేస్తున్న యువకులు**